సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 17 సెప్టెంబర్ 2024 పేజీలు 8

## సూర్య కధనానికి అనూహ్య స్పందన

గ్రామాల్లోనే వీఏఓలు ఉండేలా

### చర్యలు తీసుకుంటాం

ఇంచార్జి ఏపీఎం వెంకటేశ్వరరావు

**సూర్య ఎఫెక్ట్**

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ : మండలంలో పనిచేస్తున్న మండల సమైక్య వీఏఓలు గ్రామంలో అందుబాటులో ఉండకుండా వేరే ఊరిలో ఉంటూ డ్వాక్రా మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సూర్య పత్రికలో కథనం వెలువడిన విషయం విధితమే. దీనిపై మండల సమైక్య ఇన్చార్జి ఏపీఎం ఎన్ వెంకటేశ్వరరావు సూర్య పత్రిక కధనానికి వివరణ ఇస్తూ పోచంపల్లి గ్రామంలో విఓఎగా పనిచేస్తున్న తన భర్త వ్యాపార రీత్యా చిల్లకల్లు గ్రామంలో ఉండటం వల్ల పోచంపల్లి 2

# బందరు అభివృద్ధికి నాదీ భరోసా



- కష్టమని వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటా
- మూడు నెలల్లో దాదాపు 1338 అర్జీలు పరిష్కరించాం
- వరదలతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం అందిస్తాను
- వరదలపైనా వైసీపీ బురద రాజకీయం చేయడం సిగ్గుచేటు
- పడవలతో గుద్ది ప్రకాశం బ్యారేజీ పడగొట్టాలని చూశారు
- నీచ రాజకీయాలు చేస్తే సహింబోమని ప్రజాదర్బార్‌లో మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక

**మచిలీపట్నం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** ప్రజలకు అండగా నిలిచే విషయంలో ఎలాంటి మీమాంశ ఉండబోదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏడు సార్లు ప్రజాదర్బార్ నిర్వమించాం. గత రెండు వారాలుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, విజయవాడలో నెలకొన్న అసాదరణ పరిస్తితుల కారణంగా ప్రజాదర్బార్ నిర్వహించుకోలేకపోయాం. ఇప్పటి వరకు 1338 అర్జీలు అందుకున్నామని, అందులో 1270 అర్జీలు వివిధ శాఖలకు చెందినవి కాగా.. వ్యక్తిగతమైన అర్జీలు 68 వరకు వచ్చాయి. ఆర్ అండ్ బీ శాఖకు చెందినవి అత్యధికంగా వచ్చాయి. మిగతా 2లో



## ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించండి

వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వరద ప్రభావిత ప్రాంతాలలో సత్వరమే పారిశుధ్య నిర్వహణ పూర్తిచేసి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులతో అన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం కండ్రిక, ఉడా కాలనీ, రాజీవ్ నగర్, నున్న, ముస్తాబాద్, తదితర ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తన పర్యటనలో గమనించిన పేరుకుపోయిన వ్యర్థాలను చూసి మిగతా 2లో...

## పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రశాంతంగా భక్తులు అమ్మ దర్శనం చేసుకోవాలి

దసరా ఏర్పాట్లు పరిశీలనలో సీపీ

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** సోమవారం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భక్తులు అందరూ ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయబోవు భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు సలహాలు అందించారు. ఈ నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్, తూర్పు జోన్ డి.సి.పి. గౌతమి షాలి, ట్రాఫిక్ డి.సి.పి కృష్ణమూర్తి నాయుడు ఏ.డి.సి.పి.లు, ఇతర అధికారులతో మిగతా 6లో...





నష్టపోయిన రైతాంగాన్ని పూర్తిస్థాయిలో

## ప్రభుత్వం ఆదుకుంటుంది

పామర్రు శాసన సభ్యుడు వర్ల కుమార్ రాజా

**పామర్రు సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** కృష్ణా నదికి సంబంధించిన వరదల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని పూర్తిస్థాయిలో తమ ప్రభుత్వం ఆదుకుంటుందని పామర్రు శాసన సభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. సోమవారం ఆయన పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మండలం కనిగిరి లంక, ములకలపల్లి లంక గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కనిగిరి లంకలో గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఇప్పటికే వరి పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారాన్ని ప్రకటించిందని, వాణిజ్య పంటలకు సంబంధించి రెండు మూడు రోజుల్లో ప్రభుత్వ నిర్ణయం వెలువడనుందని తెలిపారు. ప్రభుత్వ ప్రకటన వెలువడిన అనంతరం నష్టపోయిన రైతాంగానికి పూర్తిస్థాయిలో సహకారం 2

(మొదటిపేజీ తరువాయి)

### గ్రామాల్లోనే వీఓఏలు ఉండేలా

# చర్యలు తీసుకుంటాం

### ఇంచార్జి ఏపీఎం వెంకటేశ్వరరావు

గ్రామానికి ప్రతి రోజు వెళ్లి డ్వాక్రా సభ్యులకు అందుబాటులోనే ఉంటుందని ఆయన తెలిపారు. డ్వాక్రా సభ్యులకు ప్రతిరోజు అందుబాటులో ఉండే విధంగా పోచంపల్లి గ్రామంలోనే వీఓఏ ఉండేలాగా చర్యలు తీసుకుంటామని ఏపీఎం తెలిపారు. అలాగే 2019 గత ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి కొన్ని గ్రామాల్లో పురుషులను విఓఏలగా నియమించారని నూతనంగా ఎవరిని నియమించలేదని త్వరలో వారి స్థానంలో కూడా మహిళ విఓఏ లను నియమించే విధంగా ఉన్నతాధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని ఆయన అన్నారు. గ్రామాల్లో డ్వాక్రా సభ్యులకు విఓఏలు అందుబాటులో లేకపోతే సహించేది లేదని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.విఓఏల నుండి డ్వాక్రా సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన ఏపీఎం దృష్టికి తీసుకురావాలని అన్నారు.

### నష్టపోయిన రైతాంగాన్ని పూర్తిస్థాయిలో

# ప్రభుత్వం ఆదుకుంటుంది

(మొదటిపేజీ తరువాయి)



అందిస్తానని పేర్కొన్నారు. అలాగే లంక గ్రామాల్లో ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో మాట్లాడుతానని తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వెంటనే తాను వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం,జనసేన పార్టీలు రెండు దేహాలు వేరైనా ఒకే మనసులా కలిసిమెలిసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా ఉండే ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు కూడా కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు స్థానంలో టవర్లు ఏర్పాటు గురించి అధికారులతో చర్చించి అవి ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. అలాగే పొలాల్లో ఏర్పడిన ఇసుక మేటలు తొలగింపునకు ఉపాధి హామీ పథకం లేదా మరేదైనా పథకం ద్వారా తొలగించేందుకు అధికారులతో చర్చిస్తానని తెలిపారు. రైతులకు సంబంధించి ఈక్రాప్ నమోదు చేసినా చేయకపోయినా నష్టపరిహారం అందించేందుకు తగు చర్యలు చేపడతామని చెప్పారు.



రైతులకు పాసుబుక్కుల సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకురాగా రెవెన్యూ అధికారులతో మాట్లాడి వాటి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని వరద బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరదల సమయంలో కనిగిరిలంక వద్ద పడవ బోల్తా పడిన సంఘటనలో బాధితులను రక్షించిన రాంబాబు గోపిరాజులను శాలువాలతో సత్కరించి ఒక్కొక్కరికి 2500 రూపాయలు వంతున నగదు సహాయాన్ని కూడా ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిరాటి సుజాత, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి, వీరపనేని శివరాం, లుక్క రేణుక రావు, నెక్కలపు మురళి, లోయ శివరామకృష్ణ, గోపాలకృష్ణ బూరగడ్డ వీరబాబు, గంగాధర్ రావు, సాంబశివరావులతో పాటు తాసిల్దార్ కే. కుసుమకుమారి, రెవెన్యూ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# బందరు అభివృద్ధికి నాదీ భరోసా





(మొదటిపేజీ తరువాయి)

అదే సమయంలో ఉద్యోగాల కోసం కూడా దాదాపు 198 అర్జీలు వచ్చాయి. దాదాపు 970కి పైగా అర్జీలు పూర్తి చేశామని, ఆయా శాఖల వద్ద పెండింగులో ఉన్న అర్జీలను కూడా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారని, వాటిని సాధించేలా ప్రభుత్వం పని చేస్తోంది. గత ప్రభుత్వంలో నష్టపోయిన వారంతా ప్రస్తుత పాలనలో బాగుపడతామనే ఆశ కలుగుతోందని అన్నారు.

పది రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా ఉమ్మడి కృష్ణా జిల్లా మొత్తం నీట మునిగింది. ఎన్నడూ లేని విధంగా 11.48 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావడంతో జిల్లా మొత్తం ముంపునకు గురైంది. 11.70 లక్షల క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన ప్రకాశం బ్యారేజీకి 11.48 లక్షల వరద రావడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఇంతటి వరద కళ్ల ముందు కనిపిస్తున్నా ప్రజలు భయపడకుండా సహాయక చర్యలకు ముందుకొచ్చారు. ప్రజలు, అధికారులు పకడ్బందీగా పనులు చేయడంతోనే ప్రాణాపాయం లేకుండా చేసుకున్నాం. ప్రకాశం బ్యారేజీ దిగువన కట్టలపై తెల్లవార్లూ కాపలా కాసి మరీ ప్రజల్ని అప్రమత్తం చేశారు. ఎక్కడైనా గండిపడే అవకావం ఉందనిపిస్తే ముందుగానే ఇసుక బస్తాలు వేసి నీరు జనావాసాల్లోకి చేరకుండా అడ్డుకుని ప్రాణాలు పోకుండా చూసుకున్నారు. అలాంటి వారందరికీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

### గత ప్రభుత్వ నిర్వాకంతోనే విజయవాడకు ఈ దుస్థితి

గత ప్రభుత్వ మయాంలో పోలవరం కుడి కాలువ మట్టితో ఇతర కాలువల కట్టలు బలోపేతం చేసే అవకాశం ఉన్నా అలా చేయలేదు. పైగా మట్టిని అమ్ముకుని జేబులు నింపుకున్నారు. ఫలితంగా ఒక్క మచిలీపట్నం నియోజకవర్గంలోనే 42 వేల హెక్టార్లకు పైగా పంటలు నీట మునిగాయి. లంక గ్రామాల్లో వేలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. వారందరికీ నిత్యావసర సరుకులిచ్చాం. ఆహారం సకాలంలో అందించి ఆకలితో బాధపడకుండా చూసుకున్నాం. అదే సమయంలో నష్టం అంచనాలను కూడా సిద్ధం చేశాం. త్వరలోనే పరిహారం అందజేతకు కూడా సన్నాహాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉంది. ఇప్పటికే ఇన్సూరెన్స్ కంపెనీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల సర్వీస్ సెంటర్లతో ముఖ్యమంత్రి చర్చించారు. కేంద్ర బృందం రెండు సార్లు వరద ప్రబావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేసింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పంటలన్నింటినీ దగ్గరుండి పరిశీలించారు. ప్రతి రైతునీ కేంద్రం ఆదుకుంటుందని బరోసా కల్పించారు. అదే సమయంలో బుడమేరును పునరుద్దరించేందుకు కేంద్రం నుండి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజల కోసం ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రేయింబవళ్లు శ్రమించి పని చేస్తుంటే ఒక్క రోజు వచ్చి జగన్ రెడ్డి నానా యాగీ చేస్తుండడం సిగ్గుచేటు.

### బెజవాడను శ్మశానం చేసేందుకు కుట్రలు చేశారు

విజయవాడకు మణిహారం లాంటి ప్రకాశం బ్యారేజీని సైతం కూల్చేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. దాదాపు 40–50 టన్నుల బరువుండే పడవల్ని ఒకదానితో ఒకటి కట్టి కూల్చాలనుకోవడాన్ని మించిన మూర?త్వం ఇంకోటి ఉంటుందా? జగన్ రెడ్డి నిర్వాకం కారణంగా బుడమేరుకు గండ్లు పడ్డాయి. 32 డివిజన్లు నీట మునిగాయి. లక్షలాది మంది అవస్తలు పడుతున్నారు. గన్నవరం, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాలు సహా కొల్లేరు వరకు అనేక ప్రాంతాల్లో లక్షలాది మందిని అవస్తలకు గురి చేశాడు. సహాయక కార్యక్రమాలపై కూడా జగన్ రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదం. ఏ ఒక్కరికీ ఆహారం అందలేదు అనే మాట రాకుండా పని చేస్తుంటే.. అరకొరగా వచ్చి హడావుడి చేస్తున్నాడు. బాధితుల వద్ద గంట కూడా నిలబడని వ్యక్తి జైల్లో ఉన్న నేరస్తుల్ని పరామర్శించడానికి పరిగెత్తుకుంటూ వెల్లాడు.

విజయవాడ వరద సహాయక కార్యక్రమాల్లో బాగస్వాములైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లకు మనస్ఫూర్తిగా దన్యవాదాలు. ప్రజల కోసం తపించి పోరాట పటిమతో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు. కార్యక్రమంలో జనసేన ఛార్జి రామకృష్ణ, బీజేపీ ఇంఛార్జి సోడిశెట్టి బాలాజీ పాల్గొన్నారు.



# ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించండి

(మొదటిపేజీ తరువాయి)

అక్కడున్న శానిటరీ ఇన్స్పెక్టర్ ని మందలించి, దగ్గరుండి వ్యర్థాలను తీసేలా చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ రామకోటేశ్వరావుతో అన్నారు. తదుపరి రాజీవ్ గాంధీ స్కూల్‌లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు స్కూల్లో చేయాల్సిన పారిశుద్ధ్య నిర్వహణ సత్వారమే పూర్తిచేసి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ఎక్కడైతే స్కూళ్లు, ఆస్పత్రులు ఉన్నాయో అక్కడ వెంటనే పారిశుద్ధ్య నిర్వహణ సత్వరంగా పూర్తి చేసి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.







# ప్రపంచంలోనే అత్యధికంగా 50,000కు పైగా కార్నియా మార్పిడి చేసిన ఎల్వీపీఈఐ



విజయవాడ మేజర్ న్యూస్ : ప్రపంచంలో ఏ సంస్థకూడా ఎన్నడూ సాధించని విధంగా అత్యధిక కార్నియా మార్పిడులు చేసిన విశిష్టతను ఎల్విపిఈఐలోని శాంతిలాల్ సంఘ్వి కార్నియా ఇన్స్టిట్యూట్ సాధించింది. ఈ సందర్భంగా నగరంలోని కోడే వెంకట చౌదరి ప్రాంగణం దరి ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్లో జరిగిన కార్యక్రమంలో ఎల్విపిఈఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ మాట్లాడుతూ 1987లో స్థాపించినప్పటి నుంచి ఎల్విపిఈఐ 50,000కు పైగా కార్నియా మార్పిడులు చేసిందని తెలిపారు. శాంతిలాల్ సంఘ్వి కార్నియా ఇన్స్టిట్యూట్ (ఎస్ఎస్సిఐ). ఒక ప్రపంచ వనరుల కేంద్రంగా%శ్రీ% ఆశించబడిన ఈ కేంద్రం ప్రపంచంలోని కార్నియా వైకల్యం, అంధత్వ కారణాలు, రూపాలన్నిటినీ ప్రభావితం చెయ్యడానికి పనిచేస్తుందన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా కార్నియా సంరక్షణా సౌకర్యాల సామర్థ్య నిర్మాణం అభివృద్ధికై ఒక పెద్ద వనరు అన్నారు. భారతదేశంలో వ్యాపించిన, నాలుగు నేత్రనిధులు రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి, హైదరాబాద్ మోహ్సిన్ నేత్రనిధి, విశాఖపట్నం దృష్టి దాన్ నేత్రనిధి, భుబనేశ్వర్ టికెఈబి విజయవాడ ప్రస్తుతం ప్రతి సంవత్సరం 12,000కు పైగా నేత్రదానాలను అందుకుంటున్నాయన్నారు. వీటి సఫలతవలన, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ఒడిషా రాష్ట్రాలలో కార్నియా మార్పిడులకొరకు వెయిటింగ్ లిస్ట్ లేదని చెప్పారు. శాంతిలాల్ సంఘ్వి కార్నియా ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా ప్రవీణ్ వడ్డవల్లి మాట్లాడుతూ కార్నియా వ్యాధుల ఫలితంగా వచ్చే కంటి సమస్యలకు సరైన చికిత్స అందుబాటును కొనసాగించడంపై శాంతిలాల్ సంఘ్వి కార్నియా ఇన్స్టిట్యూట్ కేంద్రీకరిస్తుంది," అన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళులు అర్పించిన కొదమల ప్రభుదాసు



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ : పట్టణంలోని నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలియజేస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ కొదమల ప్రభుదాస్ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి 50 సంవత్సరాలుగా కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడు ఏచూరి అన్నారు. 1974 లో జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో విద్యార్థి దశ నుండే ఉద్యమంలో ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం నేడు సిపిఎం ప్రధాన కార్యదర్శిగా అత్యున్నత దశలో ఉన్నప్పుడు ముగిసింది. ఈ కాలంలో అనేక ఒడిదుడుకులు అనుకూల పరిస్థితులు ఎదురైన వెనకడుగు వేయకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపారు. జే ఎన్ యు వైస్ చాన్సలర్గా ఇందిరాగాంధీని పదవి నుండి దించేందుకు చేసిన పోరాటం ఆనాడు దేశవ్యాప్తంగా చర్చాంశం అయింది. నేషనల్ ఫ్రంట్ యునైటెడ్ ఫ్రంట్ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిపిఎం బయట నుండి మద్దతునిచ్చే అంశంలో ప్రధాన భూమిక పోషించారు పార్లమెంట్ లో అనేక ప్రజా సమస్యలపై గళం విప్పారు. కీలకమైన ఉపాధి హామీ పథకం, అటవీ హక్కులు వంటి పథకాలు తీసుకురావడంలో ప్రధాన పాత్రధారి 2004 నుండి 2015 వరకు రాజ్యసభ సభ్యునిగా కీలకమైన అంశాలపై పార్లమెంట్ లో చర్చించారు. 2015 నుండి సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా,ప్రతిపక్షాల ఐక్యత, లౌకిక, ప్రజాతంత్ర శక్తులను కూడగట్టడం, ప్రశ్నించే గోతుకల రక్షణ వంటి అంశాలపై కృషి చేశారు. ప్రతి ఒక్కరితో స్నేహభావంతో మెలిగే స్వభావం వలన అన్ని పార్టీల్లోనూ మంచి సంబంధాలు కొనసాగించారు. అని ప్రభుదాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బి.ఎస్.పి అధ్యక్షులు కె.వి రత్నం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యానర్ల విషయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ






పెడన, మేజర్ న్యూస్ : స్థానిక బస్టాండ్ సెంటర్లో గల చిప్రా గణపతి ఆలయం వద్ద బ్యానర్ల విషయంపై ఇరు వర్గాలకు ఘర్షణ, దీంతో సమాచారం అందుకున్న పోలీసు అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరి ఘర్షణను అదుపు చేశారు. వివరాల ప్రకారం వినాయక చవితి వేడుకలలో భాగంగా సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల గణపతి వలయం వద్ద నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమం, భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది ఆలయానికి సమీపాన వేరొక బ్యానర్లు ఏర్పాటు చేయడంతో ఆలయ నిర్వాహకులు వ్యతిరేకించారు. దీంతో ఆగ్రహాన్ని గురైన కొంతమంది భారీ సంఖ్యలో అక్కడకు చేరుకుని ఘర్షణ వాతావరణం సృష్టించారు. అంతేగాక ఆలయం మీదకి రాళ్లు విసిరారని స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో గతంలో రెండు రాజకీయ వర్గాలకు చెందిన బ్యానర్ల విషయంలో కూడా ఘర్షణలు జరిగాయి.దీంతో పోలీసులు భారీగా ఆ ప్రాంతానికి చేరుకుని అక్కడ 144 సెక్షన్ అమలపరిచారు. ఇరువర్గాల వారు ఎవరు కూడా ఇటువంటి బ్యానర్లు ఏర్పాటు చేయడానికి వీలులేదని హెచ్చరించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతాన్ని అంతా పూర్తి బందోబస్తు తో ఆధీనంలోకి తీసుకున్నారు. అనంతరం ఇరు వర్గాల వారు వేరువేరుగా తమ ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించుకునేలా పోలీసులు ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా మచిలీపట్నం మీడియా ప్రతినిధుల గణనాథుని నిమజ్జనోత్సవం





మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం మీడియా మిత్రులు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిరిలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన పూజా కార్యక్రమాల అనంతరం సోమవారం మట్టి గణనాథుని నిమజ్జనోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గణనాథుడిని ఉంచి నిమజ్జనానికి మంగినపూడి బీచ్ కు భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఊరేగింపులో భాగంగా తీన్ మార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రింట్ %ఊ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా మిలాద్ నబీ

చల్లపల్లి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ : ఇస్లాం మతగురువు మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు (మిలాద్ ఉన్ నబీ)ను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చల్లపల్లిలో ముస్లిం సోదరులు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చల్లపల్లి పెద్దమసీదు వద్ద ఇస్లాం పతాకాన్ని ఎగురవేసి అతిపెద్ద ఇస్లాం జెండాతో ముస్లిం సోదరులంతా గ్రామ పురవీధుల్లో ప్రదర్శన చేపట్టారు. ప్రవక్తను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు గురువులు, మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నసీం ఖోరీ, ముస్లిం పెద్దలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అనిశ్చితి మధ్య విజయవాడలో మిశ్రమ సెంటిమెంట్లు

విజయవాడ మేజర్ న్యూస్ : ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ అనిశ్చిత్ ఇండెక్స్ 2024ని విడుదల చేసింది. ఆర్థిక అనిశ్చితిని నిర్వహించడంలో విజయవాడ యొక్క ప్రత్యేక వైఖరిని ఈ నివేదిక వెల్లడించింది. ఆర్థిక అనిశ్చితి విషయానికొస్తే, 93 శాతం విజయవాడ స్పందనదారులు రాబోయే ఐదేళ్లలో ఆర్థిక అస్థిరత స్థాయిని అంచనా వేస్తున్నారు. జాతీయ సెంటిమెంట్ 88 శాతం కంటే కొంచెం ఎక్కువ నిరాశావాదం ఇక్కడ కనిపిస్తుంది. విజయవాడలో పని షెడ్యూల్ అనిశ్చితి కూడా ఎక్కువగా కనిపించింది. 51 శాతం మంది ఉద్యోగులు కొత్త పనులు లేదా అంశాల పరంగా అనూహ్యతను ఎదుర్కొంటున్నారు. జాతీయ సగటు 43 శాతంతో పోలిస్తే, ఇది మరింత సవాలుతో కూడిన పని వాతావరణాన్ని సూచిస్తుంది. కేవలం 43 శాతం మంది వ్యాపారులు మాత్రమే తమ వ్యాపార స్థిరత్వం, వృద్ధిపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## హెచ్ఎండి నుంచి 105 4జి, హెచ్ఎండి 110 4జి ఫోన్లు



విజయవాడ మేజర్ న్యూస్ : హెచ్ఎండి 105 4జి హెచ్ఎండి 110 4జిలను ఇప్పుడు హెచ్ఎండి పరిచయం చేసింది. యూట్యూబ్, యూట్యూబ్ మ్యూజిక్, యూట్యూబ్ షార్ట్స్ ని క్లౌడ్ ఫోన్ యాప్ ద్వారా మునివేళ్లపై అందించేలా దీనిని తీర్చిదిద్దారు. ఇది ప్రతి ఒక్కరికీ ఆధునిక సౌలభ్యం, వినోదాన్ని అందించడానికి రూపొందించబడింది. ముందుగా లోడ్ చేసిన యాప్ ద్వారా ఇంటర్నెట్ యాక్సెస్ లేకుండా సురక్షితమైన యుపిఐ లావాదేవీలను నిర్వహించగల సామర్థ్యం ఈ ఫోన్లను ప్రత్యేకంగా నిలుపుతుంది. ఒక సంవత్సరం రీప్లేస్మెంట్ హామీతో ఇవి లభిస్తాయని హెచ్ఎండి ఇండియా ఏపీఏసీ సీఈఓ అండ్ విపి రవి కున్వర్ తెలిపారు.

## ముస్లిం సోదరుల ర్యాలీలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజును పురస్కరించుకుని ముస్లిం సోదరులు చేపట్టిన ర్యాలీలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ రామకృష్ణ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రంగనాయక స్వామి పవిత్రోత్సవాలు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : శ్రీ రంగ నాయక స్వామి వారి దేవస్థానం,రాబర్ట్ సన్ పేట మచిలీపట్నం నందు శ్రీ స్వామివారి పవిత్రోత్సవాలు అంగరంగ వైభవంగా మొదలైనవి మొదటి రోజుల్లో భాగముగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన, కంకణ ధారణ, దీక్షా స్వీకరణ జరిగినవి అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేశారు.



## ఘనంగా జవ్వాజి యువన్ మొదటి పుట్టినరోజు వేడుకలు

**అన్న క్యాంటీన్ కి రూ.40,000ల వాటర్ ఫిల్టర్ బహూకరణ**

**జగ్గయ్యపేట రూరల్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట మండలం గుండబోయినపాలెం గ్రామానికి చెందిన బిల్డర్ జవ్వాజి చెన్నకేశవరావు, పుష్పావతిల మనువడి మొదటి జన్మదినం ది. 15.09.2024 ఆదివారం సందర్భంగా ది.16.09.2024 సోమవారం రోజున జగ్గయ్యపేట పట్టణం లోని అన్న క్యాంటిన్ కి రూ. 40,000/- విలువ గల వాటర్ ఫీల్టర్, అన్నదానానికి రూ.10,000ల విరాళంగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గింజుపల్లి రమేష్, పద్మనాభుని కుటుంబరావు, ధూళిపాళ్ల లక్ష్మణరావు, గింజుపల్లి వెంకట్రావు, సూర్యదేవర రాంప్రసాద్, కొర్రకూటి సైదులు, వడేఘుర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో ఆదుకోవడానికి ముందుకు వస్తున్న వారికి అభినందనలు



**నందిగామ, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్:** పట్టణంలోని 16వ వార్డు పాత బైపాస్ గ్యాస్ కంపెనీ రోడ్డులో నందిగామ మాజీ సైనికులు వరద బాధితుల సహాయార్థం 60 మందికి నిత్యవసర సరుకులు, దుస్తులు పిల్లలకు పౌష్టికాహార బిస్కెట్లను ఇచ్చుటకు ముందుకు రాగా సోమవారం నాడు శాసన సభ్యులు తంగిరాల సౌమ్య ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి బాధితులకు సరుకులు దుస్తులు పౌష్టికాహారం బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మానవసేవయే- మాధవసేవని ప్రకృతి వైపరీత్యంతో కొన్ని దశాబ్దాలుగా ఎన్నడు చూడని ఎదుర్కొని విపత్తును ఎదుర్కోవడం జరిగింది. ఇటువంటి సమయంలో వరద బాధితులకు సహాయం చేయడానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందిస్తున్నాను. ఇటువంటి ఆపత్కర పరిస్థితులలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఎవరికి తోచిన విధంగా వారు వరద బాధితులకు సహాయం చేయాలని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించిన కోండ్రు మోహిత్



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** కోండ్రు వెంకట రత్నం (టీచర్) కుమారుడు కోండ్రు మోహిత్ ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించడం తో మోహిత్ ని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అభినందించారు. జగ్గయ్యపేట పట్టణం, విష్ణు ప్రియ నగర్ కి చెందిన మోహిత్ గుంటూరు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ఫ్రీ సీటు సాధించినందుకు శ్రీరాం తాతయ్య ప్రశంసించారు. మోహిత్ డాక్టర్ గా బీదలకు సేవ చేయాలనీ శ్రీరాం తాతయ్య కోరినారు. ఎంతో కష్టపడి చదివితే గాని ఫ్రీ మెడికల్ సీటు రాదని మోహిత్ బాగా చదవడం వలనే సీటు వచ్చింది అని అన్నారు.ఈ సందర్భంగా మోహిత్ ను శాలువాతో శ్రీరాం తాతయ్య సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకట రత్నం కుటుంబ సభ్యులు, వెంకటేశ్వర్లు సుధానంద్ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పెద్ద మసీదులో మీలాద్ ఉన్ నబి వేడుకలు

- పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ
- ప్రవక్త యొక్క విశిష్టతను తెలియజేసిన మత గురువులు
- ప్రపంచ శాంతి, సర్వ మానవళి కోసం ప్రత్యేక ప్రార్థనలు
- పెద్ద మసీదులో భారీ అన్న(లంగర్) వితరణ



**నందిగామ, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం మీలాద్ - ఉన్ - నబీ పర్వదినం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ముస్లిం సోదరులు నిర్వహించిన మీలాద్ ఉన్ నబీ ర్యాలీ, వేడుకలలో పాల్గోని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.పట్టణంలో పెద్ద మసీదు నుండి పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ముస్లిం మత గురువు అల్తాఫ్ రజా, రాష్ట్ర ముస్లిం మైనార్టీ హక్కుల అధ్యక్షులు ఫరూక్ షిబ్లి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫాతఉల్లా, పెద్ద మసీదు ముత్తావలి మహమ్మద్ ఖాజా మొహిద్దిన్ తదితరులు, ప్రభుత్వ ఖాజీ అహ్మద్ రజ్వి, పెద్ద మసీదు గురువు సాధిక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సోదరభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తుందని అన్నారు.తోటివారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని,ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్దాలను తీసుకురావాలి పేర్కొన్నారు.మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలను సార్థకం చేయాలని,ప్రపంచ మానవాళికి ప్రవక్త చూపిన ప్రేమ, కరుణ, ధర్మ మార్గంలో నడుస్తూ సమాజ సేవకు కృషి చేద్దామని అన్నారు. ర్యాలీ అనంతరం పెద్ద మసీదులు సర్వ సమాజం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు ఇంటీరియం రిలీఫ్ ఇవ్వాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వరద బాధితులు కోసం అహర్నిశలు శ్రమించిన ప్రభుత్వంకు, ఉద్యోగస్తులకు స్వర్ణాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 18వ తేదీ జరుగు క్యాబినెట్ సమావేశంలో అక్టోబర్ నెలలో దసరా పండుగ సందర్భంగా ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్స్ కు ఇంటీరియం రిలీఫ్ ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. కొత్త పీఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి సత్వరమే చర్యలు తీసుకొనుటకు అభ్యర్థించుచున్నాము. అదేవిధంగా ఉద్యోగస్తులకు రావలసిన డిఏ, డిఆర్ బకాయిలు సరెండర్ లీవ్,ఏపీ జి ఎల్ ఐ, పిఎఫ్ నగదును చెల్లించవలసిందిగా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సాలార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మిర్జా రియాజ్ హుస్సేన్ ఒక ప్రకటనలో కోరినారు. వరద బాధితుల సహాయ సహకారాలు అహర్నిశ శ్రమించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఉద్యోగస్తులకు ప్రత్యేకించి కేంద్ర పారా మిలిటరీ దళాలకు స్వర్ణాంధ్ర టీచర్స్ అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## వరద బాధితుల సహాయార్థం రూ.లక్ష విరాళం



**పామర్రు సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** ఇటీవల సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకుగాను తోటవల్లూరు మండలం వల్లూరు పాలెం గ్రామానికి చెందిన చెన్నుపాటి యువ చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల చెక్కును స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజాకు అందజేశారు. సోమవారం పామర్రు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో యువ చైతన్య రాష్ట్ర సభ్యులు శాసనసభ్యుని కలసి వరద బాధితుల సహాయార్థం విరాళంగా లక్ష రూపాయలు చెక్కును అందించారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దాసరి



**పెడన మేజర్ న్యూస్ :** దార్శనికత, ధార్మికత, భారతీయతలకు నిలువెత్తు రూపం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ, ప్రతి పౌరుడి హృదయంలో భారతీయతను బలంగా నాటుతూ స్వదేశీ, స్వయం సమృద్ధి నినాదాలను ముందుకు తీసుకువెళ్తున్న నాయకుడు అని జనసేన ఆంధ్ర ఎన్నికల సెంట్రల్ కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా దాసరి ఒక ప్రకటనలో మాట్లాడుతూ మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా నినాదంతో రక్షణ రంగంలో స్వావలంభన సాధించిన మోదీ నాయకత్వ పటిమ భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని తెలిపారు. ఆయన పదేళ్ల పాలనలో ఇంటా బయటా ఆయన సాధించిన విజయాలు కోకొల్లలు. వికసిత్ భారత్, విక్షిత్ భారత్ 2047 సంకల్ప దీక్ష బూని రెండు విడతల పాలనలో దేశాన్ని 5వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి చెందుతుందని పేర్కొన్నారు. ఎన్డీఏ 3.0 పాలనలో 3వ ఆర్థిక శక్తిగా భారతదేశ పతాకను సగర్వంగా నిలపాలన్న మోదీ జీ ఆకాంక్షలు నెరవేరాలి. 2047 నాటికి భారతదేశాన్ని అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగాలని జనసేన తరపు కోరుకుంటున్నామన్నారు. 75వ పడిలో అడుగిడుతున్న మోదీ జీ సంకల్పం సిద్ధించాలని, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, నిండు నూరేళ్ల ఆయుష్షు ప్రసాదించాలని కోరుకుంటూ పెడన నియోజకవర్గ జనసేన పార్టీ పక్షాన ప్రధానమంత్రి కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సమాజ సేవకు కృషి చేయడమే ప్రవక్త సందేశం

## టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా





**నందిగామ, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త జన్మదినం మీలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా శుభాకాంక్షలు తెలియ జేశారు. నందిగామ పట్టణంలో ముస్లిం సోదరులు నిర్వహించిన మీలాద్ ఉన్ నబీ ర్యాలీ, వేడుకలలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫతావుల్ల మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినం సంద ర్భంగా ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సోదరభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తుందని అన్నారు.తోటివారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుం దని, ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్దాలను తీసుకురావాలి పేర్కొన్నారు.

మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలను సార్థకం చేయాలని, ప్రపంచ మానవాళికి ప్రవక్త చూపిన ప్రేమ, కరుణ, ధర్మ మార్గంలో నడుస్తూ సమాజ సేవకు కృషి చేద్దామని అన్నారు. అనంతరం పెద్ద మసీదులో ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు, ముస్లిం మత పెద్దలు, మత గురువులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పబ్లిక్ స్కూల్లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఏసీపీ రవికిరణ్



**నందిగామ, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** మీలాద్ ఉన్ నబి (మహమ్మద్ ప్రవక్త జన్మ దినం) పురస్కరించుకొని నంది గామలోని ప్రతిభా హైస్కూల్లో రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా నందిగామ ఏసిపి డాక్టర్ రవి కిరణ్ పాల్గొని రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏసిపి మాట్లా డుతూ సమాజానికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలు చేయటం అభినందనీయం అని అన్నారు. ముఖ్యంగా యువత ముందుకు వచ్చి ఇటు వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ హై స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎండి షేర్ అలీ, ప్రతిభ హై స్కూల్ డైరెక్టర్ ఎండి సిద్దిక్ హుస్సేన్, ప్రముఖ న్యాయవాది,షేక్ కరీముల్లా, మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## అన్నసమారాధనలో పాల్గొన్న బండి రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక పందిర్లను మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పా ర్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణ సందర్శించి అన్న సమారాధనలో పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణేష్ నిమజ్జనలు



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్రులను సందర్భం గా మండలంలో పలు గ్రామాలలో ఘనంగా గణేష్ నిమజ్జోత్సవ కార్య క్రమాలు జరిగాయి. రెడ్డిగూడె లోని కాపులు బజార్ ఉన్న గణ నాథుడు, లడ్డు ప్రసాదం 51 వేల రూపాయలకు వేలం పాట ద్వారా రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గనిపిశెట్టి పెద్ద నాగేశ్వరరావు సొంతం చేసుకున్నారు నాగేశ్వరరావుని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అలాగే రాజగోపాలస్వామి ఆలయంలో ఏర్పా టు చేసిన గణనాథుని లడ్డును 22500కు రెడ్డిగూడెం గ్రామానికి చెందిన త టవర్తి సత్యనారాయణ వేలంపాట ద్వార సొంతం చేసుకున్నాడు.. అనంతరం గ్రామంలో మంగళ వాయిద్యాలు యువకుల ఆనందోత్సాహాల నడుమ గ్రామో త్సవం నిర్వహించి సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు.

## రావెళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ



**చల్లపల్లి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం మంగళాపురంన కు చెందిన రావెళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది నిరుపేదలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక కోమలానగర్ ఎదురుగా నివసించే నిరుపేద మహిళలు, లక్ష్మీపురం ఎస్టీ కాలనీలోని మహిళలకు ఫౌండేషన్ చైర్మ న్ రావెళ్ల ఉదయ్కుమార్, అధ్యక్షులు నిడమానూరి దిలీప్కుమార్, కార్యదర్శి రావెళ్ల విజయ్కుమార్లు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతి నిధులు తొట్టెంపూడి మల్లి, పర్చూరి సురేష్, పులివర్తి పండు, వార్డు సభ్యురాలు దోనేపూడి శిరీష, నేతలు గొరిపర్తి సుబ్బారావు, కొల్లి రమేష్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## నీట మునిగిన పొలాలు పరిశీలించిన ఎమ్మెల్యే

**పామర్రు సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు కార ణంగా బుడమేరు డ్రైన్ పొంగి పెదపారుపూడి మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. మండల పరిధిలోని సోమవర ప్పాడు, నాగాపురం తదితర గ్రామాలలో పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా సోమవారం పర్యటించి నీట మునిగిన పొలాలను పరిశీలించారు. వరి పొలా లు నీట మునగడంతో పాటు ఎక్కువ రోజులు నీరు నిలబడి ఉన్న కారణంగా పైరు మొత్తం కుళ్ళిపోయిందని, దీంతో తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. దీనిపై ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ఎకరానికి పదివేల రూపాయల వంతున ఆర్థిక సాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే ప్రకటించారని త్వరలో ఈ నష్టపరిహారాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు అధికారులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు. పెదపారుపూడి మండలం సోమవరప్పాడు, నాగాపురం గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను, ఇండ్లను పరిశీ లించిన పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వారితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు క్రైస్తవ సంఘాలు సహాయం




**చల్లపల్లి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** సోమవారం చల్లపల్లి మండలం వెలివోలులో ఇండియన్ ఇవాంజికల్ చర్చ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం అందించారు. మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ స్టీఫెన్ జోసఫ్ ఆర్థికసహాయం మూడు లక్షల వ్యయంతో సంస్థ జిల్లా చైర్మన్ ఎన్. కృష్ణ జోసఫ్ ఆధ్వర్యంలో పోతార్లంక, రావిలంక, రాముడుపాలెం, పాపవినాశనం, వెలివోలు, పాపాయిలంక గ్రామాలకు చెందిన 300 మంది వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు, పండ్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 1977లో ఉప్పెనకు ధ్వంసమైన దివిసీ మకు ప్రపంచ దేశాల నుంచి అనేక క్రైస్తవ సంఘాలు కదలివచ్చి గ్రామాల పునర్నిర్మాణంలో భాగస్వాములయ్యారన్నారు. వరద నేపథ్యంలో క్రైస్తవ సంఘాల సహాయం వరద బాధితులకు ఉపశమనం కలిగిస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇమ్మానియేల్ బైబిల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణీ



**పామర్రు సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** ఇటీవల సంభవించిన వరదల కార ణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు మచిలీపట్నంలోని ఇమ్మానియేల్ బైబిల్ మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. తోటవల్లూరు మండలం వల్లూరు పాలెం శివారు గ్రామాలైన రావిచెట్టులంక,పిల్లివానిలంక, తోడేలు దిబ్బ గ్రామాల్లో సుమారు 100కు పైగా కుటుంబాలకు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రీస్తు సేవకులైన ఇమ్మానియేల్ బైబిల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బాధితులను ఆదుకోవడం హర్షనీయమని పేర్కొంటూ వారిని అభినందించారు. బైబిల్ మినిస్ట్రీస్ కార్యదర్శి రెవరెండ్ జి. ఏబుల్, రెవరెండ్ ఎస్ కె అహరాన్, రెవరెండ్ ఎస్.కె ప్రభు కుమార్, కరుణకుమార్, జయరాజ్,అహ్మద్ బాబు, మోజెస్ కరుణాకర్ తదితరులు ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, దుప్పట్లను బాధిత కుటుంబాలకు అందజేశారు.

## తోటి వారికి కరుణతో సేవ చేయడమే ప్రవక్త లక్ష్యం



**నందిగామ, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం మీలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారుక్ షిబ్లి శుభాకాంక్షలు తెలియ జేశారు. నందిగామ పట్టణంలో ముస్లిం సోదరులు నిర్వహించిన మీలాద్ ఉన్ నబీ ర్యాలీ, వేడుకలలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా షిబ్లి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సోదరభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తుందని అన్నారు. తోటివారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని,ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్దాలను తీసుకురావాలి పేర్కొన్నారు. మహ మ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనల ను సార్థకం చేయాలని,ప్రపంచ మానవాళికి ప్రవక్త చూపిన ప్రేమ, కరుణ, ధర్మ మార్గంలో నడుస్తూ సమాజ సేవకు కృషి చేద్దామని అన్నారు. అనం తరం పెద్ద మసీదులో ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు, ముస్లిం మత పెద్దలు, మత గురువులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎదిగేకొలదీ ఒదిగి ఉండే నాయకులు భూపతిరాజు



**విజయవాడ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీలో సాధరణ సభ్యునిగా ప్రస్థానం మొదలుపెట్టి, కష్టపడి, నీతి, నిజాయితీ, నమ్మకం, నిబద్ధత, అంచెలంచెలుగా ఎదిగి, ఎదిగేకొద్ది ఒదిగి ఉండే మంచి మనసున్న భూపతిరాజు శ్రీనివాస వర్మ, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగా భాద్యతలు తీసుకున్నందుకు వారిని విజయవాడలో పార్టీ కార్యాలయంలో సోమవారం కలసి ఏపీ జేఏసీ అమరావతి (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల జేఏసీ) తరపున వివిధ అనుబంద సంఘాలతో కలసి ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, కోశాధికారి కనపర్తి సంగీతరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకి ఉద్యోగులన్నా, ఉద్యోగ సంఘాలన్నా ప్రత్యేకమైన అభిమానమని, ప్రజలు మన్ననలు పొందిన మంత్రివర్యాలు ప్రజాశేవలో మంచి పేరుతెచ్చుకోవాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ సన్మానం కార్యక్రమంలో రెవిన్యూ సర్వీసెస్ అసోషియేషన్ రాష్ట్ర నాయకత్వం, ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య, వారి కార్యవర్గ సభ్యులు, పి.ఆర్.ఇంజనీర్సు అసోషి యేషన్ అద్యక్షులు కె.సంగీతరావు, వారి కార్యవర్గ సభ్యులు, ఏపీ పోలీస్ ఆఫీసర్సు అసోసియేషన్ అధ్యక్షులు జనుకుల శ్రీనివారావు, వారి కార్యవర్గ సభ్యులు, ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం స్టేట్ చైర్ పర్సన్ పారేలక్ష్మి, సెక్రటరీ జెనరల్ పొన్నూరు విజయలక్ష్మి,ఏపీ ప్రభుత్వ నాల్గవ తరగతి ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యస్.మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు, మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోషియేషన్ నాయకులు నాగే శ్వరరావు, కార్యవర్గ సభ్యులు, గవర్నమెంట్ రిటైర్డు ఎంప్లాయిస్ అసోషియేషన్ నాయకులు పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు, డి.యల్.పి.ఓ, డి పి ఓల రాష్ట్ర అసోషియేషన్ అధ్యక్షులు కె.పి.చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు, గ్రా మ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్ద రాష్ట్ర అధ్యక్షులు వి.అర్లయ్య, లేభర్ ఆఫీసర్సు అసోషియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి బి.కిశోర్ కుమార్, కార్యవర్గ సభ్యులు,కాంట్రాక్టు ఔట్ సోర్సింగు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుమన్, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి జి.అనుపమ, ఏపీ విఆర్ఏ సం ఘం రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య, సిటిజేఏసి నాయకులు మంద పాటి శంకరరావు, సురేంధ్ర, యన్టీఆర్ జిల్లా రెవిన్యూ సర్వీసెస్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బత్తిన రామకృష్ణతో పాటు అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## వాసవి మార్కెట్ గణేష్‌ను దర్శించుకున్న ఎమ్మెల్యే

**నందిగామ, మేజర్ న్యూస్:** నందిగామ పట్టణంలోని వాసవి మార్కెట్ గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. జగ్గయ్యపేట శాసనస భ్యులు శ్రీరామ రాజగోపాల్ తాతయ్య గణేష్ ని దర్శించుకుని అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఏచూరి రాము, పెద్దిరాజు, అమరయ్య తదితరులు తాతయ్యకు ఘనసన్మానం చేశారు. సోమవారం రాత్రి ఉత్సవాల్లో భాగంగా జబర్దస్త్ టీం ప్రత్యేక హోదా నిర్వహించారు. పట్టణ ప్రజలకు జబర్దస్త్ టీం చేసిన హాస్యానికి ఆనందం వ్యక్తం చేశారు.

## విపత్తుల బాధితులకు ప్రభుత్వమే కాదు సాటి సంఘీయులు కూడా ఆదుకోవాలి



**విజయవాడ, మేజర్ న్యూస్:** ఎవ్వరూ ఊహించిన విపత్తులు సంభవించినప్పుడు ప్రభుత్వంతోపాటు తోటి సంఘీయులు, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి ఆదుకోవలసిన అవసరం ఉందని సీనియర్ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం రవీంద్రనాథ్ బాబు పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక చిట్టి నగర్‌లోని శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో సోమవారం ఉదయం ఏ పి ఎన్ బి సంక్షేమ సంఘం, న్యూస్ సంస్థల ఆధ్వర్యంలో వరదలలో నష్టపోయిన పేద మహిళలకు తుమ్మిడి సంస్థ దాదాపు లక్ష రూపాయలు విలువైన చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమములు ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వరద బాధితులకు న్యూస్ (నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సర్వీసెస్) ద్వారా వరదలలో నష్టపోయిన నాయి బ్రాహ్మణ పేదలకు దాదాపు నాలుగు లక్షల రూపాయల నిత్యవసర వస్తువులు, వస్త్రాలు బహుకరించినట్లు తెలిపారు. వస్త్రాలు బహుకరించిన తుమ్మిడి సంస్థల యజమాని తుమ్మిడి శ్రీనివాస్, తెలుగు తోరణం పత్రిక సంపాదకులు అన్నవరపు బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సహకారంతోపాటుగా వరదలలో సర్వం కోల్పోయిన వారికి అవకాశం ఉన్న ప్రతి వారు సహాయమందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎన్బి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్కాపురం కనకారావు, రాష్ట్ర సంక్షేమ సంఘం నాయకులు కొమ్మవరపు భాను ప్రసాద్, కుటుంబ సంక్షేమ శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఎం. రామనాథం, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు డి. రాము, నవిరి మహేష్, రాయవరపు గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పీ.ఎం.పి.ఏ. తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా కోలా లక్ష్మీపతి



**విజయవాడ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసి యేషన్ (ఏ.పీ.ఎం.పి. ఏ.) తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా కోలా లక్ష్మీపతి ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ప్రకటిం చారు. సోమవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వీర్ల శ్రీరామ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ పనిచేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులు వృత్తి పరంగానే కాక గత ప్రభుత్వాల హయాంలో జర్నలిస్టులకు ఉన్న సంక్షేమ పథకాలు కూడా కోల్పోయి ఇబ్బంది పడ్డారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే జర్నలిస్టు సంక్షేమంపై రాష్ట్ర సమా చార శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి, నూతన సమాచార కమిషనర్ కు వినతిపత్రాలు సమర్పించామన్నారు. అందులో భాగంగా జర్నలిస్టుల హెల్త్ కార్డుల పునరుద్ధరణ జరిగిందని అందుకు సమాచార, ఆరోగ్య శాఖ మంత్రు లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పరంగా గత ప్రభుత్వం విధించిన నిబంధనలను సరళీకరించాలని, వర్కింగ్ జర్నలిస్టు అందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని,జర్నలిస్టు హెల్త్ కార్డుల పరిమితి 5 లక్షలకు పెంచాలని, తక్షణమే జర్నలిస్టుల 10 లక్షల భీమా సౌకర్యాన్ని 20 లక్షలకు పెంచి పునరుద్ధరించాలని ఆయన డిమాండు చేశారు. జర్నలిస్ట్ పిల్లలకు విద్యాసంస్థల్లో ఫీజ్ రాయితీ జీవోను రాష్ట్ర ప్రభుత్వమే విడుదల చేయాలన్నారు. కరోనాలో చనిపోయిన పాత్రికేయ మి త్రుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేషియా తక్షణం అందజేయాలని కోరా రు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిస్వార్ధంగా సేవలను అందిస్తూ చనిపోయిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు, 20. సంవత్సరాలు జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తున్న జర్నలిస్టులందరికీ పలు రాష్ట్రాలలో అమల్లో ఉన్న విధంగా నెలకి రూ.10,000 గౌరవ పెన్షన్ స్కీమును జర్నలిస్టులకు అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇంటి స్థలం,ఇళ్ల నిర్మాణంకు ప్రభుత్వం సానుకూలంగా జీవో ఇవ్వాలని ఆయన కోరారు. ఏపీ.ఎం.పి. ఏ. తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షులు గా నియమితులైన కోలా లక్ష్మీపతి నేతృత్వంలో సీనియర్ జర్నలిస్టులు సి.బి. మోహన్ రావు, జి గాంధీ, కాటా కృష్ణ, ఏర్పేడు హరిబాబు, తులసి రామ్ చిత్తూరు, వంశీకృష్ణ రేణిగుంట, కోయల శ్రీనివాసులు తిరుమల, కుమార్ రాయల్ తిరుమల, మద్దు బాల మురళీ కృష్ణ యాదవ్, మణి తదితరులు ఉమ్మడి జిల్లాలలో సభ్యత్వం పూర్తి చేసుకుని ఏపీ.ఎంపి. ఏ.రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు.

# పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి









(మొదటిపేజీ తరువాయి)

కలిసి వినాయకుడి గుడి వద్ద నుండి అమ్మవారి టెంపుల్ కింద వరకు వెళ్లి మార్గ మధ్యలో అన్నింటిని పరిశీలించి అధికారులకు తగిన సూచనలు అందించారు. గతంలో కొండరాళ్ళు జారిపడిన ప్రదేశాన్ని పరిశీలించి మళ్ళీ పునరావృతం కాకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులకు సూచనలు అందించారు. అదేవిధంగా క్యూ లైన్లు, ఘాట్లు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రసాదం కౌంటర్లు, ఇతర ప్రదేశాలలో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, ఇతర శాఖల అధికారులకు తగు సూచనలను, సలహాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.డి.సి.పి.లు జి.రామకృష్ణ, ఏ.వి.ఎల్. ప్రసన్న కుమార్, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, దేవస్థాన ఈ.వో. కె.ఎస్.రామారావు, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# ఏపీలో విన్-విన్ విధానం - గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో చంద్రబాబు





నేరుగా ట్రాన్స్‌మిషన్ చేయాలని, మాన్యుఫాక్చరింగ్ ఎకో సిస్టమ్‌ను ప్రమోట్ చేయాల్సి ఉందన్నారు. క్లీన్ ఎనర్జీ ప్లాంటుల ఏర్పాటుకు పెట్టుబడిదారులను ఆకర్షించాలన్నారు. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్దఎత్తున ఉపాధి కల్పన జరుగుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్?లో ఉత్తమ పారిశ్రామిక విధానాలు అమలు

**విజయవాడ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉత్తమ పారిశ్రామిక విధానాలు అమలు చేయడం ద్వారా పలు ప్రాజెక్టులు సాధించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు ద్వారా క్లీన్ ఎనర్జీ సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో చంద్రబాబు మాట్లాడారు. ఏపీలో విన్-విన్ విధానంలో భూసమీకరణ జరుగుతుందని, సంస్థలకు అవసరమైన అనుమతుల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆవిష్కరణల విషయంలో కంపెనీలకు సహకారం అందిస్తామని, సౌర, పవన హైబ్రిడ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు ఇస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 4వ గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిపై భేటీలో పాల్గొని ప్రసంగిం చారు. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, ఆర్థిక సంస్కరణలకు ముం దు వృద్ధిరేటు సాధారణంగా ఉండేదన్నారు. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారత్ వాసి ఉంటున్నారని, ప్రతి నలుగురు భారత ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగురాష్ట్రాల వ్యక్తి అని తెలిపారు. ఐటీ ప్రవేశపెట్టినప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రెవల్యూషన్ మొదలైందన్నారు. గతంలో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉండేవన్న సీఎం, విద్యుత్ రంగంలో గణనీయమైన సంస్కరణలు వచ్చాయని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌ను ప్రమోట్ చేయాల్సి ఉందన్న సీఎం, విద్యుత్ బిల్లుల కట్టడికి ఆర్‌ఈతో పాటు కటింగ్ ఎడ్జ్ సాంకేతికత వాడాలన్నారు. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలని, గ్రీన్ ఎనర్జీ కారిడార్లను సరిగా నిర్వహించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ల ద్వారా

చేస్తున్నామన్న చంద్రబాబు, వీటి ద్వారా ఏపీకి పలు ప్రాజెక్టులు సాధించామని గుర్తు చేశారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉందని, గ్లీన్ ఎనర్జీ సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి ఉందని తెలిపారు. నెడ్ క్యాప్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు. సౌర, పవన హైబ్రిడ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు: ఏపీలో విన్-విన్ విధానంలో భూసమీకరణ జరుగుతుందన్న సీఎం చంద్రబాబు, భూసమీకరణ సమయంలో మానవతా కోణంలో ఆలోచిస్తామన్నారు. భూసమీకరణకు ఒప్పించి సానుకూల వాతావరణం ఉండేలా చూస్తామని, కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. సంస్థలకు అవసరమైన అనుమతుల ఏర్పాటుకు కృషిచేస్తామన్న సీఎం, సౌర, పవన హైబ్రిడ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. సహేతుకమైన ధరలకు భూమి లీజుకు ఇస్తామని తెలిపారు. అంతకుముందు గుజరాత్?లోని గాంధీనగర్?లో ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు కలిశారు. సాంకేతికతలో అగ్రగామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్, ఇప్పుడు ఇంధన రంగ అవకాశాలను అందిపుచ్చుకునేం దుకు సిద్ధంగా ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి అవకాశాలపై చర్చించేందుకు సమావేశంలో పాల్గొన్నానని సీఎం తెలిపారు. ఇంధన రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం, ఆవశ్యకతలు వివరించటం ఎంతో ముఖ్యమన్నారు. సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వినియోగ విధానంలో ప్రాథమిక మార్పులు అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. వీటన్నింటికీ 4వ గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంకేతికతలో అగ్రగామిగా ఉందన్న సీఎం చంద్రబాబు, రాష్ట్రం ఇంధన రంగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# జానీ మాస్టర్‌ను పార్టీకి దూరంగా ఉండాలని ఆదేశించిన జనసేన హైకమాండ్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** టాలీవుడ్ కొరియోగ్రాఫర్, జనసేన నేత జానీ మాస్టర్ పై ఓ యువతి అత్యాచార ఆరోపణలు చేయడం తీవ్ర సంచలనం సృష్టించింది. జానీ మాస్టర్... జనసేనాని పవన్ కల్యాణ్ కు, మెగా కుటుంబానికి సన్నిహితుడిగా పేరుపొందడంతో ఈ విషయం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో, జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. జానీ మాస్టర్ ను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించినట్టు జనసేన హైకమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. జానీ మాస్టర్ పై రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైనందున పార్టీ నాయకత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించారు. జనసేన పార్టీ వివాదాల నిర్వహణ విభాగం అధ్యక్షుడు వేములపాటి అజయ్ కుమార్ పేరిట ఈ ప్రకటన వెలువడింది. కాగా, జానీ మాస్టర్ వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న యువతి ఇవాళ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును నార్సింగి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కాగా, తనకు జానీ మాస్టర్ 2017లో పరిచయం అయ్యాడని, రెండేళ్ల తర్వాత అతడి వద్ద డ్యాన్స్ అసిస్టెంట్ గా చేరానని ఆ యువతి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ముంబయిలో ఓసారి తనను లైంగికంగా వేధించాడని, షూటింగ్ వాహనంలో కూడా వేధించాడని ఆమె వివరించారు. తనకు అవకాశాలు రాకుండా చేస్తున్నారని, జానీ మాస్టర్ నుంచి తన ప్రాణాలకు ముప్పు ఉందని ఆమె ఫిర్యాదు చేశారు. జానీ మాస్టర్ ఇటీవల సార్వత్రిక ఎన్నికలకు ముందు జనసేనలో చేరారు. ఆయన నెల్లూరు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తారని కూడా ప్రచారం జరిగింది. అయితే, ఆయనకు జనసేన నాయకత్వం పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ వైస్ చైర్మన్ పదవి అప్పగించింది.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో రాచరికపు పోకడల రద్దుకు శ్రీకారం

**రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా**


**పారదర్శకతతో కూడిన మర్యాద పూర్వక సేవలే లక్ష్యం**

**విజయవాడ,మేజర్ న్యూస్ :** రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల ద్వారా ప్రజలకు మరింత స్నేహ, మర్యాద పూర్వక వాతావరణం కల్పించడమే తమ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా అన్నారు. విజయవాడ గుణదల సబ్ రిజిస్టార్ కార్యాలయంలో సోమవారం సబ్ రిజిస్టార్ ప్రత్యేక పోడియం తొలగించే కార్యక్రమానికి సిసోడియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వయంగా పోడియం తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో సిసోడియా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజాసేవకులే అనే భావన ప్రజలలో కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో రిజిస్టార్ పోడియం చూస్తే ప్రజలకు మనం కోర్టులో ఉన్నామనే భావన కలగకుండా ఉండేందుకే ఇటువంటి మార్పులు తీసుకువస్తున్నామన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ కాలం నాటి రాచరిక పోకడలు కొన్ని ప్రభుత్వ కార్యాలయాలలో నేటికీ కొనసాగుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితులు ప్రజల మనోభావాలలో కొంత అభద్రత, భయాందోళన వాతావరణాన్ని కల్పించే అవకాశం ఉందన్నారు. ఉద్యోగులు, అధికారుల సమానత్వంతో క్రయవిక్రయదారులు మర్యాదపూర్వకమైన సేవలను పొందగలుగుతున్నామనే భావన కల్పించగలుగుతామన్నారు. ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని కల్పిస్తున్న క్రయవిక్రయదారులను ఎంతో మర్యాదపూర్వకంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గత రాచరిక పోకడలకు స్వస్తి పలికేందుకు రిజిస్టార్, సబ్ రిజిస్టార్ల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆసనాలు, పోడియంలను తొలగించి ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో మాదిరి అదే తరహా సౌకర్యాలను రిజిస్టార్ కార్యాలయాలలో కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నామని, ఫలితంగా క్రయవిక్రయదారులు మంచి వాతావరణంలో సేవలను పొందగలుగుతారన్నారు. అత్యంత పారదర్శకతను పాటించేలా అన్ని చర్యలను తీసుకుంటున్నామన్నారు.

స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మో హన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో రాచరిక పోకడలకు స్వస్తి పలికి సాధారణ, స్నేహపూర్వక వాతావరణం కల్పించాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశమన్నారు. ఇటువంటి సంస్కరణలు ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా నిలుస్తాయన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని అధికారులు ప్రజాసేవకులే అన్న భావన కల్పించగలుగుతామన్నారు. నిస్వార్థమైన సేవలందించి ప్రజల నుండి మన్ననలను పొందేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని గద్దె రామ్మోహన్ కోరారు. కార్యక్రమంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ కమీషనర్ శేషగిరి బాబు, విజయవాడ డిఐజి రవీంద్రనాథ్, ఎన్టీఆర్ జిల్లా రిజిస్ట్రార్ వివిఎస్ఆర్ ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ (ఆడిట్) కె రామారావు, గుణదల సబ్ రిజిస్టార్లు కే.ప్రసాదరావు, ఎం. కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఒకేరోజు 13,326 గ్రామసభలతో ప్రపంచ రికార్డుకెక్కిన ఏపీ



**విజయవాడ,మేజర్ న్యూస్ :** ఆగస్టు 23న 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు గ్రామసభలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన సీఎం చంద్రబాబుకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు స్వపరిపాలన ఆకాంక్ష ప్రయాణంలో కొత్త మైలురాయి ఆనందంగా ఉందన్న జనసేనాని హైదరాబాద్‌లోని పవన్ నివాసంలో ధృవపత్రాన్ని అందజేసిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్‌లో ఆగస్టు 23న రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహించి కూటమి ప్రభుత్వం ప్రపంచ రికార్డుకెక్కింది. దీన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. సంబంధిత అధికారులు రికార్డు ధృవపత్రాన్ని తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అందజేశారు. పంచాయతీరాజ్ మంత్రిగా జనసేనాని బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ఈ ప్రపంచ రికార్డు నమోదు కావడం గమనార్హం. చంద్రబాబుకు పవన్ కృతజ్ఞతలు : ఈ సందర్భంగా గ్రామసభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గత నెల 23న 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించడంలో భాగస్వాములైన అధికారులు, స్థానిక సంస్థలు, ప్రతినిధులకు పవన్ అభినందనలు తెలిపారు. స్వపరిపాలన ఆకాంక్ష ప్రయాణంలో కొత్త మైలురాయి ఆనందంగా ఉందని జనసేనాని తెలిపారు. హైదరాబాద్‌లోని పవన్ నివాసంలో సోమవారం ఉదయం వరల్డ్ రికార్డు యూనియన్ అధికారులు ఆయన చేతికి ధృవపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి కృష్ణతేజ కూడా పాల్గొన్నారు.

## ఇంధనరంగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఏపీ : సీఎం చంద్రబాబు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** సాంకేతికతలో అగ్రగామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్.. ప్రస్తుతం ఇంధన రంగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో నిర్వహించిన గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఆయన ప్రధాని నరేంద్ర మోదీని కలిసి మాట్లాడారు. ఏపీలో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి అవకాశాలపై చర్చించేందుకు సమావేశంలో పాల్గొన్నట్లు చెప్పారు. ఇంధన రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం, ఆవశ్యకతలు వివరించడం ఎంతో ముఖ్యమన్నారు. సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వినియోగ విధానంలో ప్రాథమిక మార్పులు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇవన్నీ సుసాధ్యం చేసేందుకు గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అవసరమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## నామినేటెడ్ పోస్టుల్లో

# బీసీలకే తొలి ప్రాధాన్యం

**ప్రతిష్టాత్మకమైన ఏపీపీసీబీ చైర్మన్ గా మాజీ ఐఏఎస్ కృష్ణయ్య**

**చైర్మన్ గా బాధ్యతలు నేడు చేపట్టిన కృష్ణయ్య**

**అభినందనలు తెలిపిన నేతలు, పార్టీ కార్యాలయ సిబ్బంది**

**సి.ఎం చంద్రబాబు, డిప్యూటీ సి.ఎం పవన్, హెచ్ ఆర్ డి మంత్రిశాఖ నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన కృష్ణయ్య**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి రుజువు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ప్రజతకోసం, పార్టీకోసం కష్టపడిన ఎందరో ఆశావాహులు ఎదురుస్తున్న కీలకమైన నామినేటెడ్ పోస్టుల భర్తీకి తొలి అడుగు పడింది. అందులో భాగంగానే విశ్రాంతి ఐఏఎస్ అధికారి పి. కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) చైర్మన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఏపీపీసీబీ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ గా కృష్ణయ్య ఈరోజు బాధ్యతలు చేపట్టారు. అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన కృష్ణయ్యను పార్టీ కార్యాలయ సిబ్బంది, నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు. తొలి నామినేటెడ్ పోస్టును దక్కించుకున్న కృష్ణయ్య కోసం కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, ప్రోగ్రాం కమిటీ ఇంఛార్జ్ నున్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ..తొలి నామినేటెడ్ పోస్టును బీసీలకు చంద్రబాబు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీపీసీబీ చైర్మన్‌గా ఆయన రాష్ట్రానికి మరిన్ని విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఐఏఎస్ అధికారిగా కృష్ణయ్యకు ఉన్న అపారమైన అనుభవంతో ప్రభుత్వానికి, ప్రజలకు మరిన్న ఉన్నతమైన సేవలు అందించాలని కాంక్షించారు.

# సహాయం అందజేసేందుకు వచ్చిన ఎమ్మార్పీఎస్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు







**ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** మహా జననేత మందా కృష్ణ మాదిగ నాయకత్వం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయవాడ అర్బన్ లోని ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల గృహాలను సందర్శించి వారికి నిత్యవసర సరుకులు అందచేయడం జరిగిందని ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ తెలిపారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న కటికల సైదులు మాదిగను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

నంద్యాల జిల్లా నుంచి విజయవాడ నగరంలో ముంపు గురైన ప్రాంతాలకు సహాయం అందజేయడానికి వచ్చిన ఎమ్మార్పీఎస్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విజయవాడ, రాణిగారితోటలో కొప్పుల శ్రీనివాస చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నకరికంటి సురేష్, చప్పిడి కాశి, పొడిసేటి శీను పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సౌమ్య మీలాదున్నబి శుభాకాంక్షలు





**నందిగామ, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్:** పట్టణం లోని చందమామ పేట సెంటర్ వద్ద సోమవారం మీలాదున్నాబి పండగ పర్వదినాన్ని పురస్కరించు కొని మైనారిటీ సోదర సోదరీమణులు, ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి గవర్న మెంట్ హాస్పటల్ డౌన్ రోడ్ లో గల గౌస్ - ఏ - పాక్ జండా చెట్టు వద్ద ప్రత్యేక ప్రార్థనలలో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం పుట్టిన రోజు. ప్రవక్త బోధనలైన దాతృత్వం,కరుణ,ధార్మిక చింతన, సర్వ మానవ సమానత్వం, ఐకమత్యం,మానవాళికి సదా అనుసరణీయమనే వీటన్నింటిని తెలియజేసే పండుగే మీలాదున్నబీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛత హి సేవలో అందరూ పాల్గొనండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత హి సేవలో ప్రజలందరూ పాల్గొనాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర నగర పౌరులందరికీ పిలుపునిచ్చారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో, సెప్టెంబర్ 17, 2024 మంగళవారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ప్రారంభోత్సవానికి కావలసిన ఏర్పాట్లను అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గాంధీ ఆశయంగా స్వచ్ఛ భారత్ మిషన్ గా 2014 లో మొదలైన స్వచ్ఛభారత్ 2024 కి పది సంవత్సరాల పూర్తయ్య శుభ సందర్భంగా, ఈ సంవత్సరం జరిగే స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలోని నగర పౌరులు, విద్యార్థులు, అందరూ పాల్గొనాలని స్వచ్ఛ విజయవాడలో భాగస్వాములు కావాలని అన్నారు. మంగళవారం ఉదయం స్వచ్ఛత హి సేవ ప్రారంభోత్సవ కార్యక్రమం మాకు నేని బసవపూర్ణయ్య స్టేడియంలో ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు మొదలవుతుందని ప్రజలందరూ వచ్చి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేయాలని కోరారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కే.వి. సత్యవతి, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్ చీరన్ రాయ్ పాల్గొన్నారు.





## సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరద బాధితులకు అన్నదాన కార్యక్రమం

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** మండలంలోని రెడ్యా నాయక్ తండ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వలన గ్రామంలోని విపరీతమైన నష్టం వాటిల్లింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామములోని సోమవారం సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటా కృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదలకు పాలేరు పొంగి పొర్లి బూదవాడ గ్రామంతో పాటు రెడ్యా నాయక్ తండ గ్రామంలో అనేక ఇల్లు నేలమట్టం కావటం, ఇండ్ల గోడలు పడిపోయాయని, ఇంట్లోని గల సామాన్లు, గ్యాస్ బండలు, బట్టలు, కుట్టు మిషన్లు, బియ్యం, ధాన్యం వరద ఉధృతికి కొట్టుకొని పోయాయి అన్నారు. పంట భూములు సైతం కొట్టుకొని పోయి తీవ్ర నష్టం వాటిలిందని, పంటలు మునిగిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని తక్షణమే ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారాన్ని అందించాలన్నారు. వరదల వలన ఇబ్బందులు పడిన వారిని ప్రభుత్వం ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వరదల వలన పాలేరు నుండి రానున్న కాలంలో మరింత నష్టం జరిగే అవకాశం ఉందని తక్షణమే బూదవాడ, రెడ్యానాయక్ తండ గ్రామాలకు శాశ్వత పరిష్కారంగా ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మించి భవిష్యత్తులో వరదల నుండి ఈ గ్రామాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వివి రాంప్రసాద్, కోటా రవికుమార్, దంతాల నరేంద్ర, భూశమ్మ, బాలు, షేక్ మీరా సాహెబ్, సిఐటియు నాయకులు ఎస్ రామనాథం తదితరులు పాల్గొన్నారు.




## తాళ్లూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**నందిగామ, ఆగస్టు 16, మేజర్ న్యూస్ :** పట్టణం లోని మధిర ఆర్చి రోడ్ తాళ్లూరి ఫిల్లింగ్ స్టేషన్‌లో తాళ్లూరి ట్రస్ట్ వారు వరద బాధితుల సహాయార్థం 100 మందికి దుప్పట్లు పంపిణి చేయుటకు ముందుకు రాగా సోమవారం నాడు శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి వరద బాధితులకు దుప్పట్లను అందజేశారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం ప్రతి ఒక్కరూ ముందుకు రావడం హర్షనీయం. తాళ్లూరి ట్రస్టు వారు సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు గతంలో కూడా ఇటువంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఉన్నారు. తాళ్లూరి ట్రస్ట్ వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను వరద బాధితుల సహాయార్థం మనం అందిస్తున్న సహాయం ప్రతివారికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
సూర్య దినపత్రిక నందు
కంచికచర్ల, చందర్లపాడు,
ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల్లో
పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999